క్లుప్తంగా

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

రామడుగు: మండల కేంద్రానికి ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్) మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సోమవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, నాయకులు బొమ్మరవేని తిరుపతి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎండీ ఆసిఫ్, జవ్వాజీ అజయ్ పాల్గొన్నారు.

విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట: భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మారం మాజీ సర్పంచ్, అంబేడ్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. వికారాబాద్, ఖమ్మం జిల్లాలోల్ల గుర్తుతెలియని వ్యక్తులు అంబేడ్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధ్వంసం చేసిన వారిని గుర్తించాలని కోరారు.

భగవద్గీత ప్రచారం



ప్రతులు పంపిణీ చేస్తున్న సేవాసమితి సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్, సుందరగిరి గ్రామాల్లో సోమవారం భగవద్గీత ప్రతులను పంపిణీ చేశారు. హుజూరాబాద్‌కు చెందిన త్రైత సిద్ధాంత ప్రభోత సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి విశిష్టతపై ప్రచారం నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుని పూజించాలని కోరారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సభ్యులు శ్రీదేవి, నక్షత్ర, కుమారస్వామి, రాధిక, సంతోష్, నరేశ్, రామస్వామి, సద్మ, గోపి, ప్రియాంక, అద్వితీయ, రాహుల్ పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహారం

చొప్పదండి: మండలంలోని రాగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని పోషకాహార ప్యాకెట్లు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షుడు నలుమాచు మనోహర్ పాఠశాలకు బీరువా బహూకరించారు. కార్యక్రమంలో బొడ్ల సరోజ, హెచ్ఎం రవీందర్, లక్ష్మి, అనసూర్య, విజయ, శారద, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రణవ్

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైద్యశిబిరం



మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామంలో అంతర్జాతీయ వితంతు దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ నందిత, అర్చన ప్రత్యేక ఆరోగ్య మహిళ శిబిరంలో వివిధ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ సెంటర్ కోఆర్డినేటర్స్ ఖాజాబీ, రజిత, కళ్యాణి, హైమావతి తదితరులున్నారు.

చికిత్స పొందుతూ మృతి

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల సంపత్(45) చికిత్సపొందుతూ మృతిచెందాడని గ్రామస్తులు తెలిపారు. మద్యానికి బానిసై, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం పురుగు మందు సేవించాడు. కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. సంపత్‌కు భార్య రాధ, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

కల్వర్టు పూర్తికాక కష్టాలు





సాక్షి పాఠకులు

వీణవంక: వీణవంక నుంచి కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డుపై కొంకర కుంట వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన వరదకు కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీణవంక నుంచి మానకొండూర్ మీదుగా కరీంనగర్‌కు నిత్యం ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. ఆరేళ్ల క్రితం రూ.33 కోట్ల నిధులు మంజూరు కాగా రోడ్డు పనులు చేపట్టారు. అయితే కొంకర కుంట వద్ద కల్వర్టు పనులను కాంట్రాక్టర్ పూర్తి చేయకుండా వదిలేశాడు. మామిడాలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుమలేశ్‌తోపాటు పలువురు ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా సంబంధిత అధికారులు స్పందించలేదని, ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, అసంపూర్తి పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శారణ్, మిషన్ భగీరథ ఏఈ, రామడుగు, సెల్ నంబర్: 6309954418

రామడుగు: మండలంలోని చిప్పకుర్తి బస్టాండ్ వద్ద వాటర్ ట్యాంకు కింద ఏర్పాటు చేసి గేట్‌వాల్వ్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. పైకప్పులు ఉన్నప్పటికీ గేట్‌వాల్వ్‌లపై వేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. పక్కనే పాఠశాల ఉందని చిన్నారులు గేట్‌వాల్వ్ కోసం ఏర్పాటు చేసిన సీసీ గుంతల్లో పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైకప్పులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మత్తుపదార్థాలతో భవిష్యత్ అంధకారం



హుజూరాబాద్: మాట్లాడుతున్న ఎస్సై వినోద్‌కుమార్



గంగాధర: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్



చొప్పదండిలో ఎక్సైజ్ అధికారి అశోక్‌కుమార్

చొప్పదండి: మత్తుపదార్థాల బారినపడితే భవిష్యత్ అంధకారమతుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మత్తుపదార్థాలు అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో మోహన్, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారి సంపత్, హెచ్ఎం పైడిపల్లి లక్ష్మణ్, కాన్షియస్ క్లబ్ ఇంచార్జి రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పోలీసులు

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని చొప్పదండి పోలీసులు సోమవారం మొక్కలు నాటారు. ఎస్ఐ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మీ మనసు బాగు చేసుకోండి, ఒక మొక్కను నాటండి, మాదకద్రవ్యాలకు నో చెప్పండి అనే నినాదాలతో స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

గంగాధర: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయులు సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈసందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్.సురేష్, పి.గోపాల్, ఇందిరా, రాజమహేందర్‌రెడ్డి, రాజు, మహేశ్వర్, మనోహర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

హుజూరాబాద్: పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూ...మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు.



చొప్పదండి: పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎస్ఐ నరేశ్ రెడ్డి

హుజూరాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు వివరించారు. మత్తుపదార్థాతో జీవితం నాశనమవుతుందన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యుడు రమేశ్, పాఠశాల కరస్పాండెంట్ వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామాభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని కోరుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో బీసీ నాయకుడు చందుపట్ల జనార్దన్, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. పోతిరెడ్డిపేట గ్రామం నుంచి మాచనపల్లి, కనపర్తి గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు దేవునూరి కిరణ్, కంకణాల పర్శరాములు, నాయకులు బింగి కరుణాకర్, నరుకుడు సామెల్, దేవునూరి రవీందర్, చోల్లేటి మల్లారెడ్డి, భద్రయ్య, గూళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పనులు నిలిపివేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం చేపట్టబోయే డంపింగ్ యార్డు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వీటి నిర్మాణంతో చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని, శ్వాసకోశ వ్యాధుల బారినపతారని, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు పండించుకునే పరిస్థితి ఉండదని విన్నవించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కొండాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బండి రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు, పోతిరెడ్డిపేట బీఆర్ఎస్ గ్రామ శాఖాధ్యక్షుడు చెన్నోజు రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భిక్షపతి ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభం



మొక్కలు నాటుతున్న ముద్దసాని ప్రదీప్‌రెడ్డి

మానకొండూర్ రూరల్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి రవళి అన్నారు. మండలంలోని ఊటూర్‌లో సోమవారం ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రైతులు వరికి బదులుగా ఆయిల్‌పామ్ సాగుచేయాలని సూచించారు. సొసైటీ చైర్మెన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యవేక్షణ అధికారులుగా నియమించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రెడ్డి

హుజూరాబాద్: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనితీరును పరిశీలించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా ప్రభుత్వం నియమించడం సరికాదని డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. ఈశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. 629 మండలాలు 1817 క్లస్టర్ల పరిధిలోని 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పదేళ్ల అనుభవం ఉన్న సుమారు రెండువేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి ప్రతీ విద్యా సంవత్సరం తనిఖీ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలల్లో బోధన స్తంభించిపోతుందన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడంవల్ల బోధన కష్టతరమవుతుందన్నారు. సమావేశంలో డీటీఎఫ్ బాధ్యులు చక్రధర్, వేల్పుల రత్నం, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మల్లేశం, శంకర్, శ్రీనివాస్, సదానందం, వెంకట్ స్వామి, ఆంజనేయులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

కరీంనగర్: మండల విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయకుండా సీనియర్ ఉపాధ్యాయులతో బదుల పర్యవేక్షణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమాన క్యాడర్ గల ఉపాధ్యాయులను అదే క్యాడర్ ఉపాధ్యాయుడు ఎలా పర్యవేక్షణ చేస్తాడని అన్నారు. ఉన్నత పాఠశాలలో హెడమాస్టర్ ఉండగా అతనికంటే తక్కువ హోదా గల స్కూల్ అసిస్టెంట్ హెడ్మాస్టర్‌ను ఎలా ప్రశ్నిస్తాడని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులు, మండల విద్యాధికారుల పోస్టులను నింపి ప్రభుత్వ బడులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు రైతులతో ముఖాముఖి

కరీంనగర్ అర్బన్: వానాకాలం 2025కి సంబంధించి రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాలో విజయవంతంగా జమ చేసిన సందర్భంగా ఈనెల 24న సాయంత్రం 6 గంటలకు సచివాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు రైతు సదస్సులో రైతులతో ప్రత్యక్ష ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ వాతావరణంలో ఈ రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతీ రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఇందుకు నోడల్ ఆఫీసర్‌గా మండల స్థాయి అధికారులను నియమించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు, రైతులు చేరుకునేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖీ కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఉంటుందని ఏవో షేక్ ఖాదర్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అబాది జమ్మికుంట, మండలంలోని తనుగుల, వావిలాల రైతులు హాజరై వినియోగించుకోవాలన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి, సుందరగిరి, ఇందుర్తి రైతువేదికల్లో హించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని మండల వ్యవసాయాధికారి రాజులునాయుడు సోమవారం ప్రకటనలో కోరారు. వారం రోజులుగా రైతుబంధు కార్యక్రమం కొనసాగుతున్నందున రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖీ కార్యక్రమం ఉంటుందన్నారు. రైతులు వారి అభిప్రాయాలు చెప్పేందుకు రైతువేదికకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అలాగే సుందరగిరి, ఇందుర్తి రైతువేదికల్లో సీఎం రేవంతర్‌రెడ్డి ముఖాముఖీ కార్యక్రమం ప్రసారం కానుందని తెలిపారు.

అట్టహాసంగా ఒలింపిక్ దినోత్సవం



ఒలింపిక్ వేడుకల్లో అల్ఫోర్స్ విద్యార్థులు, చైర్మన్ నరేందర్ రెడ్డి



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి

కొత్తపల్లి: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్‌లో సోమవారం అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ ఒలింపిక్ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, వివిధ దేశాల క్రీడాకారులు సమన్వయంతో ఆడుతూ క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో అట్టహాసంగా ఒలింపిక్ డే నిర్వహించారు. విద్యార్థులు ఒలింపిక్ క్రీడాజ్యోతి, ఐదు రంగుల ఒలింపిక్ రింగ్స్‌తో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. క్రీడాజ్యోతిని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి వెలిగించి ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచానికి ఒలింపిక్ డే క్రీడా స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ప్రిన్సిపాల్స్ సరితా రెడ్డి, అరుణ్, పీఈటీలు మహేందర్, తిరుపతి, జహేద, స్వామి, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యనందించాలి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యనందించాలని హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సుందరగిరి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసి పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని తల్లిదండ్రులను సర్కారు స్కూళ్లకు పంపించాలన్నారు. స్కూళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోనే శివరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శరాములు, ఉపాధ్యాయురాలు సరల, మంగ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి



హుజూరాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



గన్నేరువరంలో మొక్కలు నాటుతున్న సంపత్

హుజూరాబాద్: పట్టణంలో సోమవారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.

గన్నేరువరం: స్వాతంత్ర సమరయోధుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని గన్నేరువరంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శేట్టి సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.

ఇల్లందకుంట: బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంటలో బలిదాన్ దివాస్ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి మొక్కలు నాటారు.

రామడుగు: మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

శంకరపట్నం: కేశవపట్నం ఆశ్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ నివాళి అర్పించి మొక్కలు నాటారు.

జమ్మికుంట: పట్టణంలోని మోత్కులగూడెం, కృష్ణా కాలనీ, ఎంప్లాయిాయిస్ కాలనీలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ నిర్వహించారు. ముఖర్జీ చిత్ర పటానికి నివాళి అర్పించి మొక్కలు నాటారు. కశ్మీర్‌కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కల్పిండాన్ని తీవ్రంగా వ్యతిరేంచారన్నారు. నాటి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జన్ సంఘ్ పార్టీ స్థాపించాడని తెలిపారు.

ఇల్లందకుంట: ముఖర్జీ ఆశయాలతో బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.



జమ్మికుంటలో...



రామడుగు: శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు